COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 2 జనవరి, 2022.

## పోలవరం నిర్వాసితుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించండి

కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

రాష్ట్ర విభజన చట్టం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం అందుకవసరమైన నిధులను, అనుమతులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోంది. ఒకవైపు డ్యామ్ పనులు జరుగుతుండగా మరోవైపు భారీ వరదలు వచ్చి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రామాలకు గ్రామాలు మునిగి పోతున్నాయి. కానీ ఇంత వరకు నిర్వాసితులకు పరిహారం గానీ, పునరావాసం కానీ కల్పించలేదు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు జరుగుతున్నా, పార్లమెంటు సందర్భంగా ఢిల్లీలో ధర్నా సైతం జరిగినా కేంద్ర ప్రభుత్వం నుండి చలనం లేదు.

ఇప్పుడు తాజాగా నిర్వాసిత కుటుంబాల లెక్కలు పంపాలని కోరడం గర్హనీయం. నిర్వాసితుల పునరావాసం, అన్ని రకాల ప్రాజెక్టు అనుమతులను ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదే. మారుతున్న అంచనాలకనుగుణంగా నిధులు అందించాల్సిన బాధ్యత కూడా కేంద్రానిదే. ఆ బాధ్యత మరచి రక రకాల సాకులతో కొర్రీలు వేస్తూ ప్రాజెక్టు నిర్మాణం జాగు చేస్తున్నది. మునక ప్రాంతాల్లో అభివృద్ధి ఆగిపోయి నిర్వాసితులు త్రిశంకు స్వర్గంలో జీవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, నిర్వాసితుల పునరావాసం, న్యాయమైన పరిహారం కోసం రాష్ట్రంలోని అన్ని పక్షాలు కలిసికట్టుగా పోరాడాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం వేసి, ఢిల్లీకి అఖిలపక్ష ప్రతినిధి వర్గాన్ని తీసుకెళ్ళాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి